శృంగార కథ

# శిథిల హృదయం

పి.బి.ముకుంద్



ఆకాశం నిర్మలంగా ఉంది. వెండిమబ్బులు ఒకదాని నొకటి కౌగిలించుకుంటూ కరిగి పోతూ అలవటగా ఒరిగిపోతున్నాయి. ఒక్కో వెండిమబ్బు తన జంట మబ్బుకోసం పరుగెడుతూంది.

ఒక్కో క్షణంలో ఒక్కో మబ్బు విచిత్రమైన రూపం దాల్చుతూ అహ్లాదాన్ని కలిగిస్తున్నాయి.

ప్రసాద్ హృదయం ప్రియదర్శిని దర్శనం కోసం పరుగులిడుతూంటే రిక్షాపై వెళితే లేటవుతుందని, డిగ్నిటీకి భంగమని ఆటోపై వెళుతున్నాడు. పదిహేను రోజుల క్రితం ప్రియదర్శిని అందించిన స్వర్గం అతణ్ణి ఆనంద డోలికల్లో తేలియాడిస్తుంటే "స్పీడ్. స్పీడ్" అంటూ ఆటోవాణ్ణి తొందరపెడు

తున్నాడు.

"ఆమె తనువులో, అణువణువులో, క్షణ క్షణం ఎన్ని రసరాగధారలు ఏరులై పారు తాయి! ఆమె అనుపిస్తే చాలు వేయి ఏనుగుల బలం వచ్చినట్లుగా ఉంటుంది!" అనుకుంటూ ఆటో దగ్గరికి రాగానే, హుందాగా కూర్చునే దబ్బులిచ్చి, ఆటో ఆగకముందే దిగబోయి పడబోయాడు. దెబ్బలేం తగల్లేదు!

ఆత్రంగా వెదికాయి అతడి కళ్ళు. ప్రియ దర్శిని దర్శనమైతే తన జన్మధన్య మను కుంటూ మరీ మరీ వెదికాడు.

ప్రియదర్శిని కనిపించింది- భద్రకాళిలా! ఒక్క-క్షణంలో గుండె ఆగిపోయి సెకండ్ల ముల్లులా కొట్టుకోడం ప్రారంభించింది. ముచ్చెమటలు పోశాయి.

"ప్రియదర్శిని ఏం అలా చూస్తున్నావు? ఓ రాక్షసుణ్ణి చూసినట్లుగా" అన్నాడు బాధగా

"వాడు నయం!" అంది గంభీరంగా, భుజాలనిండా కొంగు కప్పుకుంటూ.

పదిహేను రోజుల క్రితం విందుచేసిన ఆ శరీరం అలా దాచుకోవాల్సిన అవసరమేమిటో అతడి కెంతకూ అర్థం కాలేదు. "వికసించిన పూరేకులు మళ్ళీ ముడుచుకుంటాయా? ఎగురు తూన్న పక్షి మధ్యలో రెక్కలు విరుచుకుం టుందా?" అనుకున్నాడు మనసులో. అదే మాట అన్నాడు.

"కాదు. కానీ రేకులు విప్పినందుకు బాధ పడుతూ కనీసం మంటలకు మాడిపోకుండా నైనా చూసుకుంటుంది" అంది.

"నేనేం తప్పు చేశాను! నాకంతా అయో మయంగా వుంది" అన్నాడు ఆవేదనతో.

"ప్రసాద్! అమాయకంగా నటించి, అమాయకులను మోసం చేయకు. ఇది సావి త్రింప కాదు నీ పకువాంఛ తీర్చుకోడానికి. నీలాంటి గోముఖవ్యాఘ్రాన్ని నమ్మినందుకు నన్ను నేను అసహ్యించుకుంటున్నాను. బుద్ధిగా వచ్చిన దారి వెళ్ళు!" అంది ఆవే శంగా.

అతను క్షణం నిరుత్తరుడయ్యాడు.

"విషయమేమిటో చెప్పక అనవసరంగా దూషించకు. తరువాత బాధ పడతావు. నేను చేసిన తప్పేమిటి?" ఆవేశంగానే అడిగాడు.

"కామాంధుడివై నీవు అంటించుకున్న రోగాన్ని నాకూ అంటిస్తావా? సిగ్గులేదూ. ఏ మొహం పెట్టుకొని వచ్చావు?"

తలపై పిడుగు పడింది. భూమి గిర్రున తిరిగింది. "ప్రియదర్శినీ!" అగ్నిపర్వతం బద్దలైనట్లుగా అన్నాడు.

"నీలాంటి నీచుడికి నన్ను నేను ఎట్లా అర్పించుకున్నానా అని సిగ్గు పడుతున్నాను. కమ్మని కలలా గడిచిన ఆ అరగంట నా బతుక్కి ఆరని చిచ్చు చేస్తుందని ఊహించ లేకపోయాను"

"అది కాదు ప్రియదర్శినీ ఏదో చెప్ప బోయాడు.

ఆమె మధ్యలోనే అడ్డుకొని, "నీవేదో దూరపు బంధువ్వి. కట్నాలు-కానుకలు ఎక్కువ ఇచ్చుకోనక్కర లేదని మా అమ్మ నాన్న అనుకున్నారు. మన మధ్య కాస్త స్నేహం పెరిగితే, మనసులు అర్థమైతే బంధం తేలిగ్గా వేయొచ్చని ఊహించారు. అందుకే మనకు కాస్త చనువిచ్చారు. నాలో నూ నీవంటే తీయని తలపుల తలుపులు తెరచుకున్నాయి. ప్రేమకు ప్రతిరూపంలా కనిపించి నన్ను ఉక్కిరి బిక్కిరిచేశావు. నా హృదయాన్ని తివాచిలా పరచాను నీ అనురాగ స్పర్శకోసం. కానీ నీవు- అందిందే చాలని బందిపోటులా దోచుకుపోతావా?"

అంది ఆడపులిలా.

"ప్రియదర్శినీ! నేను కావాలని ఏ మోస మూ చేయలేదు. చేయలేను కూడా, నిజం! నన్ను నమ్ము. నిన్ను మోసం చేయాలనే ఆలోచనేలేదు నాకు.

కానీ....మిత్రులు రెచ్చగొట్టే మాటల వల్ల నేను ఒక్కసారి తప్పు చేసింది మాత్రం నిజం. అందుకు నీవే శిక్ష విధించినా నేను భరిస్తాను. కానీ నీకు దూరంకాలేను. అన్నాడు తప్త హృదయంతో. కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి.

"చేసిన ద్రోహం చాలక ఇంకా మొసలి కన్నీరు కారుస్తావా? ఇంకొక్క నిమిషం నిల బడ్డా మెడబట్టి గెంటాల్సి వుంటుంది!" అంది ఖండితలా.

ప్రియా!"

"ఛీ! ఛీ! నాకు చాలా అసహ్యం నీనోట ఆ పేరు వింటే. జాలి గొలిపేలా ఎంత దీనంగా మాట్లాడుతున్నాడు-రోగ్. పెళ్ళై ఒకరిద్దర్ని కన్నాక కూడా, భార్య ఎప్పుడో ఏమో చేసిందని వదిలేసే మగాళ్ళకి తెలి యదా ఆడదానికి మీ కన్నా సున్నితమైన మనసుంటుందని, అది అతి దయనీయంగా, నిస్సహాయంగా రోదిస్తుందని. నీవు చెడింది చాలక నన్నెందుకు రెచ్చగొట్టావు?"

ఒక్క-క్షణ మాగి, అంతలోనే మరింత ఆవేశపరురాలై, "వెళ్ళు! తక్షణం ఇక్కడి నుండి వెళ్ళు. ఇంకొక్క క్షణం నిలబడ్డా నిన్నేం చేస్తానో నేనేమౌతానో నాకే తెలీదు'

మరో హట.

నీవు మనిషివే అయితే నాకు మళ్ళీ కని పించకు!"

"ప్రియా!" అనబోయాడు

ఆమె "నడు!" అంది బిగ్గరగా.

అతను వెనుదిరిగాడు,

ఆమె ధబాల్న తలుపులు వేసుకొని, బావురు మని ఏడుస్తోంది-హృదయవిదార కంగా, అపురూపంగా భావించిన ప్రేమ అసహ్యంగా ముగిసినందుకు.


క్షణికా వేశంలో చేసిన ఒక తప్పు అమృ తాన్ని కాలకూట విషంగా మార్చింది. ఒక చీకటికోణం లోకంలోని వెలుగునంతా మింగే సింది.

❊ ❊ ❊

ఆనాడు-

అంటే ప్రియదర్శిని ప్రణయామృతం చవి చూపిన నాటి ముందురోజు, అతడు ఓ మిత్రుడి రూమ్ కెళ్ళాడు, ఆ రూమ్‌లో ఇద్ద రుంటున్నారు, ఇద్దరూ బ్రహ్మచారులే! ఏవో చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ, టైప్,షార్ట్ హాండ్ నేర్చుకుంటున్నారు. మంచి ఉద్యో గాలు దొరికాకే పెళ్ళి చేసుకోవాలనే అను కున్నారు, పెళ్ళైనై తే ఆపగలిగారు కానీ కోరి కల్ని అణచుకోలేక పోయారు,

తన దురదృష్టమా అన్నట్లు వారానాడు



## ఖరీదైన సెట్టింగ్



ఇంకా పేరుపెట్టని హాలీవుడ్ కౌబాయ్ చిత్రం కోసం వేసిన సెట్టింగ్ ఇది. అనేక మైళ్ళ పొడవున సహారా ఎడారిలో వేసిన ఈ సెట్టింగ్ నిర్మాణానికి అయిదు కోట్ల రూపాయలు ఖర్చయిందని ఆ చిత్ర నిర్మాత మైకేల్ ఫెర్రారి తెలియచేశాడు.

ఓ వెలయాల్ని తెచ్చుకున్నారు రూమ్‌కి, ఇద్దరూ కామించారు. తననూ ఓ పట్టుపట్ట మన్నారు.

తను అసహ్యించుకున్నాడు.

"నీకు మగతనం లేదా?" అడిగాడు మిత్రుడు.

ప్రసాద్‌కు కోపం వచ్చింది.

"మనసులేని శరీరం నేను తాకను!" అన్నాడు.

"చేతగాని వాని నీతులు?" అన్నాడు మరో స్నేహితుడు.

"నేను పశువును కాను. మనిషిని. మనసారా ప్రేమించలేని స్త్రీని కామించలేని మనిషిని!" అన్నాడు ప్రసాద్.

మిత్రుడు భుజంపై చేయివేసి. "బ్రదర్! అంతింత పెద్ద డైలాగులెందుకు? బలంలేదని చెప్పక!" అన్నాడు వెటకారంగా.

"చూస్తావా నా సత్తా?" అన్నాడు ఆవేశంగా.

"మాకెందుకు? దాని ముందు చూపించు" అన్నాడు మిత్రుడు.

అతడికి తల తీసివేసినంత అవమానమైంది. మగాడు ఏదైనా భరిస్తాడు కానీ మగతనం లేదంటే మాత్రం భరించలేడు. పిచ్చి ఆవేశమొస్తుంది.

ఆ ఆవేశంలోనే ప్రియదర్శినిని ఊహించుకొని ఎంగిలి మెతుకును ఎంగిలి చేశాడు.

తరువాత చాలా బాధపడ్డాడు. వాళ్ళు రెచ్చగొడితే తాను రెచ్చిపోయినందుకు తన బలహీనతను పదే పదే నిందించుకున్నాడు.

ప్రియదర్శిని పరిచయమై ఆరు నెలలైంది.

ఆర్నెల్లుగా అతడి మనసులో ఎన్నో నవనందనవనాలు వెలిశాయి. ఎన్నో బంగారు మేడలు కట్టుకున్నాడు.

అతడు ఆర్-టి.సీ అప్రెంటిస్‌గా చేస్తున్నాడు. ఇంకో ఆర్నెల్లైతే ట్రైనింగు పూర్తవుతుంది. ట్రైనింగ్ పూర్తవగానే ఇద్దరి జీవితాల్ని ఒకటి చేద్దామని తీయని తలంపుతో ఉన్నాడు.

ప్రియదర్శిని తల్లిదండ్రులు పాతిక సంవత్సరాల క్రితం హైద్రాబాదు వచ్చారు కోస్తా నుండి. ప్రసాద్ ట్రైనింగ్ కోసం వచ్చాడు సిటీకి. ప్రసాద్ తన పూర్వీకుల చరిత్ర చెప్పాడు. ఆమె తలిదండ్రులు ఏదో పాత వరస కలిపారు. దానితో పరిచయం పెరిగింది.

ఆమె తలిదండ్రులు కూడా కాస్త చనువిచ్చారు.

కట్నం భారం కాస్త తగ్గుతుందని వారి ఆలోచన. అయితే అతను వాటిని ఆశించకుండానే ఆమెను తన జీవితభాగస్వామిగా చేసుకోడానికి ఉవ్విళ్ళూరుతున్నాడు. ఆమె కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నాడు.

మిత్రుల ఇంటికి వెళ్ళిన మరునాడు ప్రియదర్శిని ఇంటి కెళ్ళాడు. ఇంట్లో ఎవరూ లేరు. ప్రియదర్శిని తప్ప.

"అమ్మా నాన్నా బంధువులింటి కెళ్ళారు" అంది.

"అయితే వెళతాను!" అన్నాడు పైకి.

"వస్తే వుండమన్నాడు నాన్న!" అంది వీణలా.

ప్రసాద్ మనసు గంతులేసింది. అంతకన్నా కావాల్సిందేముంది!

ఏవో, ఎన్నో, ఎంతో మాట్లాడాలని గొంతు దగ్గరే ఆగిపోతున్నాయి.

చివరికి ఆమె చిరునవ్వు చూసి,

మాటల్లోకి దింపాడు.

"నేనంటే ఇష్టమేనా?" అన్నాడు బెరుకుగా.

"ముందు మీరు చెప్పండి!" అంది ముద్దుగా.

"నిజం చెప్పాలంటే-నాలో ఒక్క ఆలోచనైనా లేదు. నిన్ను నాదానిగా చేసుకోవాలని నేను నీ వాడిగా మారాలని తప్ప. నేను ఒక్క కలనయినా కనడంలేదు. నీవు లేకుండా. నీవు రాకుండా!" అన్నాడు మనోహరంగా.

ప్రియదర్శిని మనసు రెక్కలు కట్టుకొని ఎగిరింది. ఆమె ఒళ్ళంతా మైకం కమ్మింది.

"మీరు చెప్పలేదు మీ మనసు!" అన్నాడు.

"అంతా పెద్దవాళ్ళ ఇష్టం!" అంది గుంభనంగా.

ఎంతయినా. ఆడది బయట పడదు. ప్రతీ మాట పరోక్షంగానే అంటుంది. కాని కళ్ళల్లో కాంతులు కనిపిస్తున్నాయి.

ఆమె కాఫీ తెచ్చింది,

గ్లాసు ఇవ్వబోతుంటే ఇద్దరి చేతులు వణికాయి, కాఫీ తొణికి అతడి ప్యాంట్‌మీద పడింది, అతడు కర్చీఫ్‌తో తుడుచుకోబోతుంటే. ఆమె వంగి పైట చెరగుతో అద్దబోయింది. ఇద్దరి తలలు ఢీకొన్నాయి-

"అయ్యో" అని ఒకరి తలను మరొకరు నిమురబోయిన చేతులు నిలువెల్లా తడిమేయి.

కళ్ళల్లో వలపు, చెక్కిళ్ళలో మెరపు. పెదాల్లో విరుపు. గుండెల్లో పిలుపు. చేతులకు ఒడుపు, చివరికి వయసుగెలుపు.

ఒకరి కౌగిలిలో మరొకరు కరిగి, ఒకరి గుండెల్లో మరొకరు నిండి, ఒకరి ఆర్తిని మరొకరు అర్థంచేసుకొని, ఒకరి తృష్ణను మరొకరు తీర్చి, సంతృప్తులై ఒరిగిపోయారు అలసటగా, ప్రేమకు పట్టాభిషేకం చేసుకున్నారు, ఒకరి ఎదలో మరొకరు తిష్టవేసుకున్నారు. నిజంగా వారి కలయిక అద్భుతం. అమోఘం.

అది జీవితంలోని మధురాతి మధుర ఘట్టం

** ** **

కానీ....కానీ....ఆనాటి వేశ్య సంగమంతో తనకు సిఫిలిస్ వ్యాధి అంటుకుందని. అది కొన్నాళ్ళకి గానీ బయట పడదని అతడికి నిజంగా తెలియదు.

విరిసిన గులాబి తొలినాడే చీడ పట్టి రాలిపోయింది. చెడిన పురుషత్వాన్ని బాగుచేసుకున్నాడు. కాని హృదయం శిథిలమైంది-మళ్ళీ కోలుకుండా. సుందర స్వప్నం భగ్నమైంది—మళ్ళీ నిద్ర రాకుండా చేసి-

అరగంటలో ఆకాశంలోని వెండిమబ్బులన్నీ కారుమబ్బులై భీకరంగా గర్జిస్తున్నాయి-